

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర పేజీలు : 4 సంపుటి : 1 - సంచిక 227 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 25- 11 - 2024 వెల-6




# రూ. 100కోట్లు మాకొద్దు

విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం

ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం

స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి

స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు.

-మిగతా2లో

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న హోమ్ మినిస్టర్



2లో




## మున్సిపల్ కాంప్లెక్స్‌ల్లో అదే గలీజు

ఒంగోలు అద్దంకి బస్టాండ్‌లో ఉన్న కార్పొరేషన్ కాంప్లెక్సు

పేరు ఒకరిది.. పెత్తనం మరొకరిది!

బినామీలతో కార్పొరేషన్ ఆదాయానికి గండి

అమలుకు నోచుకోని జీవో నెం.56

మామూళ్ల మత్తులో రెవెన్యూ విభాగం

ఒక్క కూరగాయల మార్కెట్‌లోనే రూ. 4.5కోట్ల బకాయి

-మిగతా2లో

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లు, కూరగాయల మార్కెట్‌లోని షాపుల్లో కొందరు తిష్ఠవేసి సొమ్ము చేసుకుంటున్నారు. కార్పొరేషన్‌కు దక్కాల్సిన ఆదాయాన్ని అప్పనంగా కాజేస్తున్నారు. కోట్లలో గండికొడుతున్నారు. లీజు పేరుతో షాపులను దక్కించుకుని వాటిని ఇతరులకు అద్దెకిచ్చి భారీగా లాభపడుతున్నారు. అధికారులు కూడా వారి విషయంలో మెతకవైఖరిని ప్రదర్శించడం విమర్శలకు తావిస్తోంది.

ఒంగోలు, కార్పొరేషన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరపాలక సంస్థకు చెందిన దుకాణ సముదాయాల్లో గ'లీజు' పర్వం కొనసాగుతోంది. సబ్ లీజుల పేరిట కొందరు దందా చేస్తుండటంతో కార్పొరేషన్ ఆదాయానికి కోట్ల రూపాయల్లోనే నష్టం వాటిల్లుతోంది. రెవెన్యూ సెక్షన్ గూడుపుఠాణీ కారణంగా కొద్దిమొ త్తంలో అద్దె రూపంలో చెల్లిస్తున్న లీజుదారులు ఆపై వాటిని మార్కెట్ ధరకు మించి అధిక అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. కార్పొరేషన్‌లో పలుకుబడి గలిగిన వ్యక్తులు ఏళ్ల తరబడి షాపింగ్ కాంప్లెక్స్‌లలో తిష్ఠవేసి ఉన్నారు. వేలల్లో అధికారులకు అద్దెలు చెల్లిస్తూ, లక్షల్లో ఆదాయాన్ని పొందుతున్నారు. కొందరైతే నామమాత్రపు అద్దెను సైతం చెల్లించడం లేదు.ఇటీవలి వరకు కొనసాగిన కొందరు ఆర్‌ఐలు చేతివాటం చూపి, ఉదాసీనంగా వ్యవహరించడం, గడువు ముగిసిన వాటికి తిరిగి వేలం వేయకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండిపడింది.

**ఏళ్లతరబడి అవే అద్దెలు**

కార్పొరేషన్ నిబంధనల ప్రకారం 56 జీవో అమలు కావాల్సి ఉంది.

## ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

ఈ నెల 29న ప్రధాని మోదీ విశాఖ పర్యటన

ఏపీకి తుపాను ముప్పు

ప్రధాని పర్యటన రద్దు చేస్తున్నట్టు పీఎంవో సమాచారం!

2లో




ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖలో పర్యటించాల్సి ఉండగా... ఇప్పుడా పర్యటన రద్దయింది. ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ప్రధాని పర్యటన రద్దు చేశారు. ఈ మేరకు పీఎంవో వెల్లడించింది.

## టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డు బ్రేక్.

29 రోజుల్లోనే 50 లక్షలకు చేరుకున్న సభ్యత్వం

ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని క్యాడర్ కు లోకేశ్ పిలుపు

పార్టీలో సరికొత్త విధానానికి శ్రీకారం

కష్టపడే కార్యకర్తలకు రిఫరల్ సిస్టం ద్వారా గుర్తింపు

-మిగతా2లో




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. పార్టీ స్థాపించిన గత 43 ఏళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా అతి తక్కువ సమయంలో అరకోటి సభ్యత్వం పూర్తయింది. గత నెల 26వ తేదీన ప్రారంభమైన సభ్యత్వ నమోదు

## సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం: పవన్ కల్యాణ్

పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఆలయాల పవిత్రత కాపాడేలా

గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న పవన్




## నేను రాజీనామా చేయలేదు: నానా పటోలే

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఘోర పరాభవం

పీసీసీ చీఫ్ పదవికి నానా పటోలే రాజీనామా చేశారంటూ వార్తలు

ఆ వార్తల్లో నిజం లేదన్న పటోలే



పుష్కరఘాట్ వద్ద అపరి శుభ్రంగా నది

కలుషితమవుతున్న మహానది

విడిచిన దుస్తులు అందులోకే

గోదావరిలోకే ప్లాస్టిక్ కవర్లు నూనె సీసాలు అక్కడే

అరటి పండ్లు..ఆకులు

మారని భక్తజనం తీరు

పారిశుధ్య సిబ్బందికి ఇక్కట్లు




కార్తీక మాసం కావడంతో పుణ్యం కోసం వేలాదిగా భక్తజనం గోదావరి స్నానాలు చేస్తున్నారు.. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వేలాది భక్తజనం తరలి వచ్చారు. అయితే పుణ్యస్నానాలు సరే..భక్తులు అవగాహన లేక అక్కడ చేసే పనులతో పాపాన్ని మూటగట్టుకుంటున్నారు.పూజల పేరిట నదులు, పర్యావరణాన్ని కలుషితం చేయడం మహాపాప మని హైందవ ధర్మం చెబుతోంది. ప్రస్తుతం భక్తులు అదే చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా రాజమహేంద్రవరంలో కోటిలింగాలఘాట్, పుష్క రఘాట్, సర స్వతి ఘాట్, గౌతమి ఘాట్, ధవళేశ్వరంలో రామపాదాల రేవు, కొవ్వూరులో గోష్పాదక్షేత్రం,తీపర్రు తదితర ప్రాంతాల్లో గోదా వరి రేవులు ఉన్నాయి. ఈ రేవులను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. కార్తీక మాసం సందర్భంగా ఆయా ఘాట్ల వద్ద ప్రతి రోజూ వేలాది మంది భక్తజనం

# టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డు బ్రేక్.

కేవలం 29 రోజుల వ్యవధిలో 50 లక్షల మార్కును దాటిపోయింది.

ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాజంపేట నియోజకవర్గం 93,299 సభ్యత్వాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కుప్పం 82,176, కళ్యాణదుర్గం 77,720, పాలకొల్లు 72,720, మంగళగిరి 65,899 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.

ఇదిలా ఉండగా, చాలాకాలం తర్వాత తెలంగాణలో సైతం ఈసారి సభ్యత్వ నమోదు పుంజుకోవడం శుభ పరిణామం. 100 రూపాయల సభ్యత్వంతో గతంలో రూ. 2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారు.

గతానికి భిన్నంగా ఈసారి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టీడీపీ మెంబర్ షిప్ డ్రైవ్ కొనసాగుతోంది. లోకేశ్ ఆదేశాలతో పార్టీలో సరికొత్త రిఫరల్ సిస్టంకు శ్రీకారం చుట్టారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ముందు వరసలో నిలిచిన వారిని మంత్రి లోకేశ్ నేరుగా ఫోన్ చేసి స్వయంగా అభినందిస్తున్నారు. దీంతో శాసనసభ్యులు, రాష్ట్రస్థాయి నేతలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు.

రిఫరల్ సిస్టంలో కష్టపడిన కార్యకర్తను నేరుగా గుర్తించే విధానం అమల్లోకి తేవడంతో క్యాడర్ ఉత్సాహంగా పనిచేస్తోంది. తాజా విధానంలో బూత్ స్థాయిలో కూడా కార్యకర్తలు చేసిన ప్రతి పని కేంద్ర కార్యాలయంలో నిక్షిప్తమవుతుంది. ఏదేని పదవులకు అభ్యర్థులను ఎంపికచేసే సమయంలో సిఫారసులతో పనిలేకుండా నేరుగా గుర్తించి పదవులిచ్చే విధానం అమల్లోకి తెచ్చారు. ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పదవుల నియామకాల్లోనూ ఇదే విధానం అనుసరించారు.

# మహానందిలో మహా వైభవంగా జల హారతులు



**మహానంది,నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కార్తీక మాసం పురస్కరించుకుని సోమవారం రాత్రి నదీజల హారతులు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, ఉప ప్రధాన అర్చకులు మూలస్థానం శంకరయ్య శర్మ, ముఖ్య అర్చకులు రాజారత్తయ్య బాబు, రాజమాణిక్య శర్మ, రాఘవ శర్మ, అర్చకులు మణికంఠ శర్మ, పండితుల ఆధ్వర్యంలో ముందుగా మహానంది లోని చిన్న కోనేరు వద్ద కోనేరులో గంగాదేవికి షోడశోపచార పూజలు చేశారు. అనంతరం అర్చకులు, పండితులు వివిధ రకాల హారతుల పూజలను శాస్త్రోక్తంగా చేయగా వేలాది మంది భక్తులు తిలకించారు.



# జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత

### సమీక్షా సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ పుష్పలత, హాజరైన అధికారులు, కౌన్సిలర్లు

**జడ్చర్ల,** : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా పుష్పలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కార్యాలయంలో పూజ లు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్‌లు, అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.


**తాగునీటి సరఫరాపై సమీక్ష**

మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత, పట్టణంలోని వార్డుల్లో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. కొన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నీరు పది రోజులకోసారి సరఫరా అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. నీటి సరఫరా సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్ గౌడ్, చైతన్య చౌహాన్, శశికిరణ్, కుమ్మరిరాజు, జ్యోతికృష్ణారెడ్డి, చైతన్యగౌడ్ పాల్గొన్నారు.



# పెరుగుతున్న టమోటా ధరలు..

**మదనపల్లె** : మదనపల్లె మార్కె ట్‌యార్డులో టమోటాల ధరలు నిత్యం పెరుగుతూ వస్తున్నాయి. సోమవారం మదనపల్లె మార్కెట్‌కు కేవలం 166 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే విక్రయానికి రావడంతో వ్యాపారుల మధ్య డిమాండ్ పెరిగి టమోటా ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. మార్కెట్‌లో మొదటి రకం టమోటా కిలో గరిష్టంగా రూ.56 పలుకగా, రెండో రకం టమోటా కనిష్టంగా కిలో రూ.32 ధర పలికింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా అనంతపురం, ఉత్తరాది రాష్ట్రాల్లో టమోటా దిగుబడి తగ్గిపోవడంతో వ్యాపారులు మదనపల్లె మార్కెట్‌వైపు వస్తున్నట్లు మండీ యజమానులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్‌కు ఈ వారంలో సరాసరిన ప్రతి రోజు 250టన్నుల టమోటా విక్రయానికి వచ్చింది. కాగా ఒక్కసారిగా 90 టన్నులు తగ్గిపోవడంతో కూడా టమోటా ధరలు పెరగడానికి కారణంగా చెప్పవచ్చు.



# మహానంది క్షేత్రంలో భక్తుల సందడి



**మహానంది, నవంబరు25,(రిపబ్లిక్ న్యూస్):** బారులు తీరిన భక్తులు... శివనామ స్మరణతో మారుమోగిన మహానంది

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మహానంది పుణ్యక్షేత్రం భక్తుల శివనామ స్మరణతో మారుమోగింది.నల్ల మల అడవులను ఆనుకుని ఉన్న మహానంది క్షేత్రంలో స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ ని దృష్టి లో ఉంచుకుని ఆలయ ఈ ఓ శ్రీనివాసరెడ్డి భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయ అర్చకులు దేవస్థానం సిబ్బంది ఆలయ తలుపులు తెరిచారు. ఆలయంలో శుభ్రపరిచాక ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన పద్ధతుల్లో ఆలయంలోకి అనుమతించారు.ముందుగా కొనేర్లలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ల ద్వారా శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్ల ను దర్శించుకునే సమయంలో భక్తులు చేసిన శివనామ స్మరణతో నల్లమల పులకించింది. రాత్రి వరకు స్వామివార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈఓ శ్రీనివాస రెడ్డి, ఏ ఈఓ మధు, సూపర్డెంట్ శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ లు ఆర్ ఎస్ శ్రీనివాసులు, శ్రీనివాసులు, నీలకంఠ రాజు, సుబ్బారెడ్డి, జగదీశ్వర రెడ్డి,వెంకట లక్ష్మి,ఆలయ సిబందిచర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు దేవస్థానం దరపున పాలు, బిస్కెట్ లను అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బంది ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



# భక్తుల సేవలో గరుడ యూత్



**మహానంది, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** అందరూ యువకులే. ఆధ్యాత్మిక భావం నింపుకున్న వారంతా భక్తులకు తమ వంతు సేవలు అందిస్తూ అభినందనలు పొందుతున్నారు. అందులో భాగంగా ప్రతి ఏడాది కార్తీక మాసంలో భక్తులకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమాలు చేస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. మహానందికి చెందిన గరుడ యూత్ సభ్యులు కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నవనందుల్లో ఒకటిగా విరాజిల్లుతున్న గరుడ నంది ఆలయం వద్ద భక్తులకు అల్పాహారం అందించి సేవలు చేశారు.

# 7 ట్రాక్టర్లు, ఎక్సకవేటర్ సీజ్

### తహసీల్దారు కార్యాలయంలో సీజ్‌చేసిన ట్రాక్టర్లు, ఎక్సకవేటర్

**బద్వేలుటౌన్,** మున్సిపాలిటీ పరిధిలోని బయనపల్లె చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న 7 ట్రాక్టర్లను, ఒక ఎక్సవేటర్‌ను తహసీల్దార్ ఉదయభాస్కరరాజు సీజ్ చేశారు. గత కొద్ది రోజులుగా మట్టిమాఫియా రెచ్చిపోయి చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సోమవారం తహసీల్దార్ తన సిబ్బందితో బయనపల్లె చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించే సమయంలో ఒక ఎక్సవేటర్‌ను, 7 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# మున్సిపల్ కాంప్లెక్స్‌ల్లో అదే గ'లీజు'

అర్హులైన వారికి మాత్రమే షాపులు కేటాయించడంతోపాటు, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సమీపంలోని ప్రైవేటు వ్యాపార షాపుల అద్దెలను పరిగణనలోకి తీసుకుని వాటిపై పదిశాతం అదనంగా అద్దెలు వసూలు చేయాలి. మూడేళ్లకొకసారి మరో పదిశాతం పెంచుతూ రెన్యువల్ చేయాల్సి ఉంది.ఆదాయానికి నష్టం వాటిల్లే క్రమంలో లీజు రద్దు చేసి, తిరిగి వేలం నిర్వహించవచ్చు. నగరపాలక సంస్థలో రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి సొంత ఆదాయంపైనే దృష్టిసారిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో లీజుదారులు ఆడింది ఆట పాడింది పాట మారింది. బినామీలు చొరబడి, ప్రభుత్వ దుకాణాలపై పెత్తనం చేస్తూ ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు.

**ఏడాదికి రూ.2కోట్ల రాబడి**

అమరజీవి షాపింగ్ కాంపెక్స్‌లో 25, టీఎల్ఎన్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 12, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో కాంప్లెక్స్‌లో 24, జయరామ్ సెంటర్‌లో 3, లాయరుపేటలో 40, ఘోష ఆసుపత్రి వద్ద 15, దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ దుకాణాలు 69, రిటైల్ షాపులు 123 ఉన్నాయి. అదే కాంప్లెక్స్‌లో పండ్ల వ్యాపారులుకు 38, పూల వ్యాపారులకు 28 షాపులను అధికారుల కేటాయించారు. మాంసాహార విక్రయాలకు చేపల మార్కెట్‌కు 25, మాసం మార్కెట్ 25, బేకరీ 1, క్యాంటీన్ 1 చొప్పున కేటాయించారు. గాయత్రి టైర్స్, ఈఆర్ఓ కార్యాలయం, బీసీ బాలికల వసతి గృహాన్ని అద్దెకు కేటాయించారు. గృహ యజమానుల నుంచి ముక్కుపిండి మరీ పన్నులు వసూలు చేసే అధికారులు ప్రభుత్వ బకాయిలపై మాత్రం ఉదాసీనత చూపుతున్నారు. ఏళ్లతరబడి కార్పొరేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం నేటికి కొనసాగడమే కారణం అని విమర్శలు ఉన్నాయి. దీంతో రూ.కోట్ల రూపాయల విలువ చేసే మునిసిపల్ ఆస్తులు ఉచితంగానే అనుభవిస్తున్న ఆయా దుకాణాల యజమానులను కార్పొరేషన్ అధికారులు ఏం చేయలేకపోతున్నారు. కాగా మున్సిపల్ కాంప్లెక్స్‌ల అద్దెలతో ఇప్పటివరకు దాదాపు రూ.2కోట్ల మేరకే ఆదాయం వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం తిరిగి వేలం నిర్వహించి అద్దెలు పెంచితే ప్రస్తుతం ఏడాదికి రూ.5కోట్లకుపైనే ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆర్థిక వనరుల పెంపుపై పాలకులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

**కూరగాయల మార్కెట్‌లో వైసీపీ కంపు**

నగరంలోని ఊరచెరువులో గల దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో వైసీపీ కంపు కొడుతుంది. మార్కెట్ నిర్మాణం జరిగినప్పటి నుంచి కొందరు ఆ పార్టీ సానుభూతిపరులు షాపులు దక్కించుకుని వాటిలో వ్యాపారాలు చేయకుండా ఆరుబయట వ్యాపారాలు చేస్తూ కార్పొరేషన్‌కు కుచ్చుటోపీ పెడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోవిడ్ సమయం నుంచి ఒక్క రూపాయి కూడా అద్దెలు చెల్లించకుండా రాజకీయ పలుకుబడితో కొనసాగుతున్నారు. అద్దె వసూలుకు వెళ్లిన ఆర్ఐలను లోబర్చుకుని ఉద్దరగా షాపులను అనుభవిస్తున్నారు. దీంతో ప్రస్తుతం మార్కెట్‌లోని షాపుల నుంచి సుమారు రూ.4.5 కోట్లు అద్దె బకాయిలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై శనివారం కమిషనరు లీజుదారులతో సమావేశమై, నెలరోజుల్లో షాపుల అద్దెలు చెల్లించాలని ఆదేశించారు. లేనిపక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కేసులు పెడతామని హెచ్చరించారు.

# శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న హెూమ్ మినిస్టర్

**నంద్యాల క్రైం, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత శ్రీ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం జిల్లా పరిధిలోని శ్రీశైలంనకు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెూమ్ మినిస్టర్ శ్రీ భ్రమరాంబిక అతిథిగృహంనకు చేరుకోగానే జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# పుణ్యమా..పాపమా!

కార్తీక దీపాలు విడిచి పెడుతున్నారు. పూజలు చేస్తూ ప్రమిదలు, అగ రవత్తులు, అరటి పండ్లు తదితర పూజా సామగ్రిని అక్కడే వదిలి వేయడం లేదా ఆ నీటి లో పడేయడం చేస్తున్నారు. దుస్తులు, దీక్షాధా రులు తమ మాలలను కూడా నీటిలోకి విసిరేస్తు న్నారు.దీని వల్ల నీటి వనరులు కలుషితం అవు తున్నాయి.నూనె, షాంపూ, సబ్బు వంటివి నీటి లోని జీవరాశు లకు హాని చేస్తున్నాయి.నీటిలో స్నానాలకు వెళుతున్న వారికి ప్రమిదలు, గాజు లు, కొబ్బరి చిప్పల పెంకులు గుచ్చుకొని గాయ పడుతున్నారు.పూజా సామగ్రిని వినియోగించిన తర్వాత ఒడ్డున,మెట్లపై వ్యర్థాలుగా వదిలేయ డంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏదేమైనా ప్రార్థనలు, పూజలు వంటివి ఎదుటి వారికి, పర్యావరణానికి హితంగా ఉండాలేగానీ హాని కలిగించే విధంగా ఉంటే పూజా ఫలితం ఉం డదని పెద్దలు చెప్పే ఉవాచ.దైవారాధనకు పరిశుభ్రత, క్రమశిక్షణ ప్రథమ నియమాలని మరువరాదు. మరో వైపు నదీ స్నానాలు ఆచరించిన భక్తులు విడిచిన దుస్తులను ఎక్కడికక్కడ స్నానఘట్టాలపై వదిలి వేయడంతో అపరిశుభ్రం నెలకొంటుంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో అన్ని దేవతామూర్తుల ఆలయాలు ఉన్నప్పటికి నిత్య పర్యవేక్షణ లేకపోవడంతో అపారిశుధ్యం నెలకొంటుంది. కార్పొరేషన్, మునిసిపల్ అధికారులు, పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నప్పటికి అధ్వా నంగానే ఉంటుంది. ఎందుకంటే భక్తులు నదీ స్నానం ముగించుకుని తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలతో పాటు, విడిచిన దుస్తు లు చెత్తబుట్టలలో వేయకుండా ఎక్కడికక్కడ వదిలివేస్తున్నారు. దీంతో ఇబ్బందులెదుర వుతున్నాయి.రాజమ హేంద్రవరం నగర ప్రజానీకం గోదావరి నీటికే మంచి నీటిగా వినియోగిస్తారు. ప్రస్తుతం కలుషితమైన ఆ నీటిని తాగి చాలా మంది టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఆసుప త్రుల చుట్టూ తిరుగుతున్నారు. మరో వైపు మెట్లపై అడ్డంగా దీపాలు పెడుతున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గోదావరి పుష్కరాలు,శివరాత్రి పర్వదినాలతో పా టు కార్తీకమాసం నెలరోజులే కాదు.ప్రతి నిత్యం వేలాది మంది గోదావరి నదీ స్నాన మాచరించడానికి వస్తుంటారు.అటువంటి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# రూ.100కోట్లు మాకొద్దు

అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు.

దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.

**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం**

లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

# పధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

ప్రధాని తన పర్యటనలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయడంతో పాటు, పలు రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. మోదీ విశాఖ పర్యటన సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని భావించారు. ఈ సభ నుంచే ప్రధాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉంది.

ప్రధాని సభ కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్ లో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇప్పుడు పీఎంవో సమాచారంతో ఈ పనులు నిలిచిపోయినట్టు తెలుస్తోంది.

కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణ సంస్థలు చెబుతున్నాయి.

# మైనార్టీలకు ద్రోహం జగన్మోహన్ రెడ్డి

**రాష్ట్రం బాగుండాలని కూటమి ప్రభుత్వానికి మైనార్టీలు మద్దతు ఇచ్చారు.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్**

నంద్యాల నవంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్): సోమవారం పట్టణంలో 5 వ వార్డ్ నడిగడ్డ ఫాతిమా మజీదు కమిటీ సభ్యులు ,వార్డు ప్రజలు ,నందమూరి నగర్ వార్డు ప్రజలు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ని దుశ్శాలువతో సన్మానించి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎంతో వివక్షకు గురి అయి ముస్లిం మైనార్టీ సోదరులకు రావలసిన పథకాలు అందక సామాజికంగా ఆర్థికంగా వెనకబడి పోవడం జరిగింది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనా ర్టీ సోదరులకు ఒక స్వర్ణ యుగంలా ఉండేది. ముస్లిం మైనార్టీల ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎన్నో సంక్షేమ పథకాలు, ఆడపిల్లల

వివాహాలకు దుల్హన్ 50 వేలు, దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఇమాం మౌజనులకు జీతాలు, షాది ఖానాలు, ఈద్గాలు, మదర్సాల నిర్మాణం ఎన్నో పథకాలు అందేవి. మాయమాటలతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ద్రోహం చేశారు. అది తెలుసు కున్న ముస్లిం మైనార్టీ సోదరులు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పక్షాన నిలబడి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 150 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబునాయుడు, ముస్లిం మైనార్టీల కూడా అండగా ఉంటామని భరోసానివ్వటం మా అదృష్టంగా భావి

స్తూ నన్ను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నుకున్నందుకు ఆయన కు ధన్యవాదాలు తెలిపారు.



.రాష్ట్రం బాగు పడాలన్నా ,అభివృద్ధి జరగాలన్న విజన్ లీడర్ చంద్రబాబు తోనే సాధ్యం అని ప్రజలందరూ నిరూపించారని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు,ప్రజలకోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేశానని అన్నారు.రాష్ట్రంలో వైసిపి పాలనలో మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా వారికి మద్దతుగా నిలచానని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఖాజా ఫరీద్, అబ్దుల్ రషీద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాజా హాఫీజ్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే రాష్ట్ర వడ్డెర్ల మహాసభను జయప్రదం చేయండి.

పాములపాడు, నవంబర్-25( రిపబ్లిక్ న్యూస్) వడ్డెర్ల సమావేశము ఆత్మకూరులో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలిబీ

**డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు జాతీయ బీసీల కార్యదర్శి** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జనవరి నెల 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి వడ్డెర్ల మహాసభ జరుగుతుందని ఈ మహాసభలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని వడ్డెర్లందరూ తరలి రావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర ప్రతినిధుల సమావేశంలో జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు. డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు మరియు ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని , వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ కు 250 కోట్లు నిధులు మంజూరు చేయాలని , గనులలో క్వారీలలో 25 %శాతం వడ్డెరలకు రిజర్వ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసారి రాబోయే అసెంబ్లీ సమావేశాలలో వడ్డెరలకి ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయము అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంటు ఉభయ సభలైన లోక్సభ , రాజ్యసభలకు పంపాలని కోరారు.

**వడ్డెరలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల అంశాలు**

1. వడ్డెర జనాభా దామాషా ప్రకారము 250 కోట్లు వడ్డెర కార్పొరేషన్కు నిధులు మంజూరు చేయాలి విరివిగా స్వయం ఉపాధి రుణాలు గ్రూపులకు బ్యాంకుతో లింకు లేకుండా ఆర్థిక సహాయం చేయాలి .

2. క్వారీల్లో వడ్డెర్లకు 25 శాతం రిజర్వేషన్ కల్పించాలి. ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో డిపాజిట్ లేకుండా చేయాలి. నామినేషన్ పద్ధతిన 15% ప్రభుత్వ పనులు రిజర్వ్ చేయాలి

.3. వడ్డెర కులాన్ని బీసీ - ఏ నుండి ఎస్టీలలో రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం, కేంద్ర పార్లమెంటులో తీర్మానించి , రాష్ట్రపతి ఆమోదం పొందేటట్లు చేయాలి.

4. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి . పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పేరు మార్చి వడ్డే ఓబన్న ప్రాజెక్టుగా నామకరణం చేయాలి , విశాఖపట్నం సముద్రం ఒడ్డున బీచ్ లో వడ్డే ఓబన్న విగ్రహం పెట్టాలి.

5. ఆదరణ పథకం కింద వడ్డెర్లకు ఆధునిక పనిముట్లు ఉచితంగా మంజూరు ఇన్చేయాలి . 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలి .

6. వడ్డెర్లకు రక్షణ చట్టాన్ని వర్తింప చేస్తూ , రాజకీయ గుర్తింపు ఇవ్వాలి , గనులలో , క్వారీలలో నిత్యం ప్రమాదా లు ఎదుర్కొంటున్న సమస్యల వల్ల ఉచిత ప్రమాద బీమా 10 లక్షల వరకు మంజూరు చేయాలని కోరుచున్నాము, అన్ని శాఖలలో వడ్డెర కులం సర్టిఫికేట్ ప్రొడ్యూస్ చేయడం వలన చిన్నచిన్న కాంట్రాక్టు వర్కులు నామినేషన్ పద్ధతిన కేటాయించాలని కోరుచున్నాము .




పైన వివరించిన సమస్యలన్నిటిని వడ్డెరలు నిత్యం జనజీవనంలో ఎదుర్కొనటం వలన అభివృద్ధికి సంక్షేమానికి ఆమడ దూరంలో జీవనం సాగిస్తున్నాము మా పిల్లల పోషణ విద్యాభ్యాసం కుటుంబ జీవనం అత్యంత పేదరికంలో జీవిస్తున్నాము . కావున దయతో మీరు పరిశీలించి మాకు విశాల హృదయంతో సహాయం చేయగలరని కోరుచున్నాము

# ఇద్దరి అందులకు వెలుగును నింపిన బొంతల శంకరయ్య



నంద్యాల నవంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్): ఆయుష్ యోగ సేవా సమితి నిత్యసాధకులు బొంతల వెంకటేశ్వర్లు తండ్రి శంకరయ్య ఆదివారం రాత్రి స్వర్గస్తులయ్యారు. వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ కి వెంటనే ఫోన్ చేసి మా తండ్రి గారికి నేత్రాలను మేము దానం చేస్తాము అని తెలియజేయగా ఆనంద్ గురూజీ వెంటనే స్పందించి హెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి కి తెలిపి కర్నూల్ నుండి టెక్నీషియన్లు వచ్చి రెండు నేత్రాలను తీసుకొని హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ కు పంపడం జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ యోగాసభ్యులు గత 20 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడు ఆర్గాన్ డొనేషన్ పై దృష్టిని పెట్టి ఇప్పటికీ 12 మంది చేత నేత్రదానం చేపించి 24 మందికి అందులకు వెలుగును ప్రసాదించే దిశగా పయనిస్తున్నందుకు ఆనంద్ గురూజీ వీరిని అభినందించారు ప్రతి ఒక్కరు కూడా బొంతల శంకరయ్య గారిని ఆదర్శంగా తీసుకొని చనిపోయిన తర్వాత మట్టిలో కలిసిపోయి కాలి బూడిద అయ్యే బదులు ఇద్దరికీ చూపును ప్రసాదించడము చాలా మంచి శుభ పరిణామం కావున ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు భారతదేశంలో ఉన్న అందులకు చూపును ప్రసాదించే అందుకు తమ వంతు సమాచారాన్ని వెంటనే నాకు గాని ఆనంద్ గురూజీకి గాని లేదా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తెలిపిన యెడల మేము వారి నేత్రాలను భద్రపరిచి అందులకు ఏర్పాటు చేయగలమని తెలియజేశారు , మన భారతదేశంలో సంవత్సరానికి లక్ష మందికి పైగా అంతత్వంతో బాధపడుతున్నారు కేవలము దాతలు 25 వేల మంది ముందుకు వస్తున్నారు మిగిలిన వారికి కూడా చూపులు ప్రసాదించాలంటే చనిపోయిన వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా నేత్రదానం చేయుటకు ముందుకు రావాల్సిందిగా కోరుచున్నాము అని తెలియజేశారు

ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ బొంతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా తండ్రిగారు జీవించి ఉన్నప్పుడే నాకు చెప్పారు ఏమని అంటే నేను చనిపోయిన తర్వాత నా నేత్రాలను దానం చేసి తర్వాత అంత్యక్రియలు చేయవలసిందిగా నాకు అప్పుడప్పుడు చెప్పేవారు కావున నేను వెంటనే ఈ విషయాన్ని ఆనంద్ గురూజీకి తెలియజేశాను

ఈ కార్యక్రమంలో చైర్మన్ దస్తగిరి గారు యాకూబ్ గారు రిపోర్టర్ ఉస్మాన్ గారు యోగా సభ్యులు శ్రీనివాసులు రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# శివనామస్మరణతో మారుమోగిన కాసింతల క్షేత్రం





ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్: ఆళ్లగడ్డ పట్టణ శివార్ల లోని వకులా నది తీరంలో వెలసిన కాసింతల శైవ క్షేత్రం కార్తీక కడ సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఆళ్లగడ్డ తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు కాశింతల క్షేత్రానికి విచ్చేసి క్షేత్రంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వకులా నదిలో మహిళలు పవిత్ర గంగా స్నానాలు ఆచరించి నదిలో దీపాలను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు రుద్ర అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన ఇంజేటి రంగేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సుమారు లక్ష మందికి పైగా భక్తులకు అన్నదాన కైంకర్యం, వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు.

భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో పట్టణ శివారులోని పి వి ఎస్ ఆర్ గోడౌన్ వద్ద, పడకండ్ల సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు ట్రాఫిక్ ను మళ్ళించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ చిరంజీవి, రూరల్ సీఐ కంబగిరి రాముడు, సిరివెళ్ల సీఐ వంశీధర్, నంద్యాల సీఐ ఈశ్వరయ్య, పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శ్రీ అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా జడ్జి పూజలు..**

ఆళ్లగడ్డ పట్టణంలో వెలసిన శ్రీ అమృత లింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక కడ సోమవారం సందర్భంగా ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి మురళీకృష్ణ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు రాజేష్ భగవాన్ శర్మ ఆయన గోత్రనామాలతో రుద్రాభిషేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా గుడి భక్తులతో క్రిక్కిరిసింది.

**తాతయ్య స్వామి ఆలయంలో..**

పడకండ్ల సమీపంలో వెలసిన శ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య స్వామి ఆలయంలో ధర్మకర్త ప్యాపిలి శ్రీధర్, యశ్వంత్ ల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని ఈశ్వర స్వామికి, శ్రీ ఆంజనేయ స్వామికి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయమును దర్శించుకున్న భక్తులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**అహోబిలంలో...**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో కార్తీక కడ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ కొనసాగింది. ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలను అయ్యప్ప, శివ, భవాని మాలల భక్తులు యుద్ధ సంఖ్యలో దర్శించుకున్నారు.

మండలంలోని అన్ని శివాలయాలలో కూడా కార్తీక మాస శోభ నెలకొనింది.

## రైతు భరోసా కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగి



ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్: ఆళ్లగడ్డ మండలం జి జమ్మలదిన్నె గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పల్లె నాగ హరినాథ్ రెడ్డి తన ఆఫీసులోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో సహ ఉద్యోగులు వెళ్లేసరికి హరినాథ్ రెడ్డి ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. వారు వెంటనే మృతుడి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతుడిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హరినాథ్ రెడ్డికి భార్య, కూతురు ఉన్నారు. హరినాథ్ రెడ్డి భార్య రాఘవ కుమారి కూడా చాగలమరి సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. మృతుడు హరినాథ్ రెడ్డి కుటుంబం ఆర్థికపరంగా ఎటువంటి ఇబ్బందులు లేవని ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తెలియడం లేదని కుటుంబీకులు తెలిపారు. హరినాథ్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు అన్ని కోణాలలో విచారణ చేపట్టారు. కుటుంబ కలహాల, ఆర్థికపరమైన సమస్యలా, వృత్తిపరమైన సమస్యల అనే విషయం తెలియాల్సి ఉంది.

## ఎగువ అహోబిలం హుండీ ఆదాయం రూ 49.83 లక్షలు




ఆళ్లగడ్డ నవంబర్ 25 ప్రజా రిపబ్లిక్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో సోమవారం ఆలయ హుండీలను మఠం అధికారులు లెక్కింపు నిర్వహించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగిన హుండీ లెక్కింపులో మొత్తం 49,83,346/- రూ. ఆదాయం లభించినట్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మఠం సీఏ ఓ రామ్మోహన్ తెలిపారు. 46.78 లక్షలు నగదు లభించగా, 3 లక్షల రూపాయలు పైగా కాయిన్స్ రూపంలో వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మేనేజర్ మురళీధరన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు కారు బైక్ డీ... ముగ్గురికి గాయాలు




మహానంది, నవంబరు25,(రిపబ్లిక్ న్యూస్): ప్రమాద వశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయాల పాలయ్యారు. సోమవారం నంద్యాల మండలం, సాంభవరం గ్రామానికి చెందిన నాగచంద్రుడు, నాగ మోహన్, సురేంద్ర అనే ముగ్గురు యువకులు కార్తీక మాసం కావడంతో మహానంది క్షేత్రానికి మోటార్ సైకిల్ పై వచ్చారు. దర్శనం అనంతరం స్వగ్రామానికి వెళ్ళు తుండగా శ్రీనగరం అల్లినగరం గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న టి ఎస్ 08యు ఎల్ 2704 నంబర్ గల కారు టైరు పగిలి బైకును డీ కోటింది. ఈప్రమాదంలో యువకులకు కాళ్లు విరిగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం అందుకున్న ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి వెంటనే పోలీసులు రాజీవ్, వెంకటేశ్వర్లు లను సంఘటనా స్థలానికి పంపి వివరాలను సేకరించి 108 వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇద్దరు అంధులకు వెలుగును నింపిన బొంతల శంకరయ్య



నంద్యాల నూనెపల్లె, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాలకు చెందిన బొంతల శంకరయ్య ఇద్దరు అంధులకు వెలుగును నింపారని ఆయుష్ యోగ సేవా సమితి నిర్వాహకులు ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. శంకరయ్య జీవించి ఉన్నప్పుడే తన కళ్ళను దానం చేస్తానని కుటుంబ సభ్యులతో చెప్పేవారని తెలిపారు. శంకరయ్య కుమారుడు వెంకటేశ్వర్లు రెడ్ క్రాస్ సభ్యులను సంప్రదించగా వారు నేత్రాలను సేకరించారు. ప్రతి ఒక్కరూ మరణానంతరం అవయవాలను దానం చేయాలని రెడ్ క్రాస్ సభ్యులు కోరారు.

## అంకిరెడ్డి పల్లెలో విద్యార్థి ఆత్మహత్య



నంద్యాల క్రైం, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా పరిధి పరిదిలోని కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లికి చెందిన విద్యార్థి డి. సిద్ధి భాష(13) సోమవారం ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. కొలిమిగుండ్ల పోలీసుల వివరాల మేరకు.. సిద్ధి భాష హెయిర్ కటింగ్ విషయంలో అతడి పెద్దమ్మ మందలించింది. ఈ క్రమంలో మనస్తాపం చెంది ఇంటిలో ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లిదండ్రులు అతని చిన్నప్పుడే చనిపోయారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష

**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

నంద్యాల క్రైం, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని శ్రీనివాస నగర్ వద్ద నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ .రామభూపాల్ రెడ్డి గారి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి గారు, ముద్దాయి లకు 02 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. **పట్టుబడిన వ్యక్తి వివరాలు** కందమురి శివకుమార్, ఉప్పరపేట, నంద్యాల టౌన్, రంగస్వామి, లింగాపురం గ్రామం, బండి ఆత్మకూరు మండలం.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి.








## పిజిఆర్ఎస్ కు 124 దరఖాస్తులు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.

**నంద్యాల ప్రతినిధి, నవంబరు 25, రిపబ్లిక్ న్యూస్ ::** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో ఇంకా పెండింగ్లో ఉన్న 774 ఫిర్యాదులను బియాండ్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలన్నారు. వచ్చేవారం రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉండే అవకాశం ఉందని ఈలోగా ఫిర్యాదులన్నీ క్లియర్ కావాలని జెసి తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీ రాజ్ ల, సివిల్ సప్లై, పోలీస్ తదితర శాఖలో అధిక సంఖ్యలో పెండింగ్ ఉన్నాయని ఆర్డీవోలు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలన్నారు. సీఎమ్ఓ కార్యాలయపు ఫిర్యాదులు కూడ 67 పెండింగ్ లో వున్నాయని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఏపీ సేవా సర్వీసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల రీసర్వే కి సంబంధించి సూచించిన నాలుగు ప్రొఫార్మా ల్లో వివరాలు పొందుపరిచి మంగళవారం సాయంత్రంలోగా అందజేయాలని ఆర్డిఓలు, తాసీల్దార్లను జెసి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు... గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వైద్య శాఖ ఉద్యోగులకు ఈ నెల 30వ తేదీలోపు ఎన్పిసిఐ బ్యాంక్ అకౌంట్ మాప్పింగ్, జియో ట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసియున్నారని... ఇందుకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర యునైటెడ్ వార్డు, గ్రామ హెల్త్ సెక్రెటరీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామ వికలాంగ వాస్తవ్యుడు వెంకటస్వామి ప్రభుత్వం తనకు మంజూరు చేసిన ట్రై సైకిల్ వినియోగించుటలో ఇబ్బంది పడుతున్నానని తనకు బ్యాటరీ ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన సత్యారాజు తన తండ్రికి గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 136 లో 2.35 ఎకరాలు మరియు సర్వే నంబర్ 155 లో 2.35 ఎకరాలు ఉందని తండ్రి మరణానంతరం తన తమ్ముడు ఎవరికీ తెలియకుండా తన పేరుమీద ఆన్లైన్ లో మరియు పట్టాదారు పాసుపుస్తకాలు చేయించుకున్నాడని... సంబంధిత పొలాన్ని నా పేరు మీద కూడా ఆన్లైన్ చేయించడంతోపాటు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 124 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ జేసీ ఆదేశాలు జారీ చేశారు.

# ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూడాలి.



## అర్జీలు ఏట్ టు వ్యూ పెండింగ్ ఉండకూడదు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, నవంబరు 25, రిపబ్లిక్ న్యూస్ ::** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఏ ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు.. సి బెళగల్ మండలం కే సింగవరం గ్రామ రైతులు చిన్న తిమ్మన్న, నాగరాజు, ఎర్రన్న, చెన్నయ్య తదితర రైతులు మాకు సర్వే నెంబర్ 203/4,5 లో పంట పొలాలు కలవు కానీ సర్వే నెంబర్ 203/1 లోని రైతులు మా పొలాలకు ఉన్న బండ్ల రాస్తాను అడ్డుకుంటున్నారు, కావున మాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

కోడుమూరు మండల కేంద్రం గీతా లక్ష్మీ నగర్ లోని ప్రజలు మా కాలనీలో కొన్ని గృహాలకు మాత్రమే కొళాయిల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతున్నది మిగిలిన కుటుంబాలకు కూడా కొళాయి కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కల్లూరు మండల కేంద్రం వికర్ నగర్ లోని నివాసితులు పి.వసంత కుమార్, నాయుడు, బి. వినయ్ కుమార్, తదితరులు మా ప్రాంతంలోని హంద్రీ నది లో కొంతమంది బఫర్ జోన్ దాటి అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారని వాటిని అరికట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు...ఏట్ టు వ్యూ కు సంబంధించి 93 అర్జీలు ఇంకా చూడాల్సి ఉందని అందులో రెవెన్యూకు సంబంధించి 55 అర్జీలు ఎక్కువ శాతం పెండింగ్ లో ఉన్నాయని వెంటనే అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. అదే విధంగా పోలీసు శాఖకు సంబంధించి కూడా 30 అర్జీలు ఇంకా ఓపెన్ కూడా చేసి చూడలేదని సంబంధిత అధికారి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ పోలీసు అధికారులను సూచించారు. అదే విధంగా రీఓపెన్ కేసులకు సంబంధించి రెవెన్యూలో 10, పోలీసు శాఖలో 5 పెండింగ్ ఉన్నాయని వాటిపై ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రీఓపెన్ కేసులకు సంబంధించి ఆదోని ఆర్డీఓ 5, పత్తికొండ ఆర్డీఓ 3, పంచాయతీ రాజ్ ఈఈ ఆదోని 2, ఎమ్మిగనూరు రూరల్ 2, ఆర్ అండ్ బి ఎస్ 2, మున్సిపల్ కమీషనర్ ఆదోని, పంచాయతీ రాజ్ ఎస్ఈ, డిఐజి, ఎస్పిడిక్ ఆదోని, దేవాదాయ శాఖ, కోడుమూరు సర్కిల్ వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ ఆడిట్ చేసిన కేసులు పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని అధికారులు వారి లాగిన్ లో వెరిఫై చేసి పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సిఎం గ్రీవెన్స్ కు సంబంధించి జిల్లాలో ఇంకా 17 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అందులో పత్తికొండ ఆర్డీఓ 5, కర్నూలు ఆర్డీఓ 4, సబ్ కలెక్టర్ ఆదోని 4, సహాయ కమీషనర్ దేవాదాయ, జిల్లా రిజిస్ట్రార్, కర్నూలు డిఎస్పి, ఐసిడిఎస్ కర్నూలు వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాటిచ్చిన విధంగానే హైకోర్టు బెంచ్ కర్నూలులో పెడుతున్నాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన కర్నూలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు.**

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు.. మంత్రి టి.జి భరత్**



**కర్నూలు, నవంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ :** ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయనున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో కర్నూల్ బార్ అసోసియేషన్ తరుపున న్యాయవాదులు మంత్రి టి.జి భరత్ను కలిశారు. కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయడం పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒకటి తర్వాత మరొకటి నెరవేర్చుతున్నారన్నారు. ఇందులో భాగంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేసేందుకు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారన్నారు. గత ప్రభుత్వం హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పినా చేయలేకపోయిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ప్రక్రియ ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని ఆయన న్యాయవాదులను కోరారు. మంత్రిని కలిసిన వారిలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణమూర్తి, స్టేట్ బార్ అసోసియేషన్ సభ్యులు రవి గువేరా, జయరాజు, సీనియర్ న్యాయవాది జహంగీర్ బాషా, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ సింగ్, బీజేపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, న్యాయవాదులు ఓంకార్, షాహుద్దీన్, శాంతకుమార్, అయ్యస్వామి, జయసింహా, శ్రావన్, తేజస్విని, తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ 15 లక్షల జరిమానా వేస్తుంది

**-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు**

**(అంతర్జాతీయ సమాజ సేవకుడు, సింగపూర్)**



**పాములపాడు నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):**-రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని పాములపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు %e% అంతర్జాతీయ సమాజ సేవకుడు, సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పాములపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల వాళ్లు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని, వారికి ఇవ్వకుండా సతాయించడం, ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా వసూలుచేయడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి విద్యాసంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధించే అధికారం కమిషన్కు ఉంటుందని అన్నారు. ఆయా ప్రైవేటు స్కూల్, కాలేజీలలో "కోర్సు పూర్తయినా కూడా సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వడం లేదని, ప్రభుత్వ ఆదేశాల్లో పేర్కొన్న ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని కమిషన్కు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇవి విద్యార్థుల చదువులు, మరియు ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తాయన్నారు. ఇలాంటి విద్యాసంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేసే అధికారం కమిషన్కు ఉందన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు" అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఈ ఫోన్ 87126 27318, 08645-274445 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చును అన్నారు.

# 68వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక అయిన వెయిట్ లిఫ్టర్స్ మరియు రాష్ట్రస్థాయి జూడో పోటీలో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.

**కర్నూలు, నవంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ ::** ఢిల్లీలో జరిగే 68 వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను 68 రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 జూడో పోటీలో పథకాలు సాధించిన క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అభినందించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో నవంబర్ 16 నుంచి 18 వరకు గుడివాడలో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మరియు ఈనెల 23 నుంచి 24 రేపల్లెలో జరిగే 68 రాష్ట్రస్థాయి ఇస్ జి ఎఫ్ అండర్ 19 జూడో పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించిన క్రీడాకారులను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అభినందించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 16 నుంచి 18 వరకు గుడివాడలో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన ఎం పుష్పాంజలి 76 కేజీల విభాగంలో స్వర్ణ పథకం,

బి నవీన్ 102 కేజీల విభాగంలో స్వర్ణ పథకం ,,

ఎన్ లోహిత 87 కేజీల విభాగంలో కాంస్య పథకం,

బి శేషు 102 కేజీల భాగంలో కాంస్య పతకాలను, అదేవిధంగా

ఈనెల 23 నుంచి 24 రేపల్లెలో జరిగే 68వ రాష్ట్రస్థాయి ఇస్ జి ఎఫ్ అండర్ 19 జూడో పోటీలలో ఆర్ ఇసాక్ 73 కేజీల భాగంలో వెండి పథకం, బి శేషు 90 కేజీల విభాగంలో కాశ్య పథకం లను సాధించిన క్రీడాకారులను అభినందించారు.

డిసెంబర్ నెల రెండో వారంలో ఢిల్లీ లో జరిగే 68 వ జాతీయస్థాయి %e+ki% అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొననున్నారని ఈ పోటీలలో కూడా పతకాలను సాధించి మన జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.



ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ భూపతి, డివిఈఓ పరమేశ్వర్ రెడ్డి, క్రీడల కోచ్ లు యూసుఫ్, చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు: మంత్రి టి.జి. భరత్.

## ఎస్.ఏ.పి. క్యాంపులో నూతన రహదారి పరిశీలన

**కర్నూలు, నవంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ ::** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. సోమవారం ఎస్.ఏ.పి. క్యాంపులో నూతన రహదారి నిర్మించనున్న ప్రదేశాన్ని మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బళ్లారి చౌరస్తా కూడలిలో ట్రాఫిక్ తగ్గించేందుకు, హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలను కొత్త బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా ఎస్ఏపి క్యాంపు మీదుగా కొత్త రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 40 అడుగుల వెడల్పు, 116 మీటర్ల పొడవుతో రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కిడ్స్ వరల్డ్ సర్కిల్ నుండి ఉస్మానియా కాలేజీ, బుధవారపేట మీదుగా కలెక్టరేట్ వరకు, అలాగే అంబేద్కర్ సర్కిల్ నుండి రాఘవేంద్ర స్వామి మఠం వరకు రహదారుల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ ఆలయం నుండి జమ్మిచెట్టు వరకు హంద్రీ నది తీరాన బంక్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, డిఎస్పీ మాహబూబ్ బాషా, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారులకు మహర్దశ!

**గుంటూరు,** ఐదేళ్లపాటు రహదారులను ఆవరించిన గ్రహణం ఎట్టకేలకు వీడుతున్నది. రహదారుల మరమ్మతులు, నిర్వహణ, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసింది. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో రహదారుల మరమ్మతు, విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే మూడుజిల్లాల్లో ప్యాచ్ వర్కులు, తక్షణ మరమ్మతులకు కోసం గత నెలలో రూ. 35 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం, తాజాగా రహదారుల అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరు చేసింది.

**గుంటూరు జిల్లాకు రూ. 559.84 కోట్లు**

విభజిత గుంటూరు జిల్లాలో రహదారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని రహదారులు, వంతెనల నిర్మాణం, అభివృద్ధి కోసం 559.84 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో జిల్లాలో 719 కిలోమీటర్ల మేర రహదారుల్లో మరమ్మతులు చేస్తారు. గుంతలు పూడ్చి రోడ్లు వేస్తారు. వాటితోపాటు ఆగిపోయిన ఆర్వోబీలు, వంతెనలు నిర్మించడానికి కూడా నిధులు కేటాయించారు. ఎండీఆర్ ప్లాన్ కింద జిల్లాలోని 3 రహదారుల్లో 15.6 కి.మీ మేర రోడ్లు వేయనున్నారు. ఇతర జిల్లాలను కలిపే 4 రోడ్లలో 18.4 కి.మీ మేర రోడ్లు వేస్తున్నారు. సీఆర్ఐఎఫ్ నిధుల కింద 3 రోడ్లలో 14.75 కి.మీ మేర రోడ్లు వేస్తున్నారు. కాగా న్యూ డెవలప్మెంట్ బ్యాంకు ఫేజ్- 1 కింద 262.64 కోట్లతో జిల్లాలోని 13 రోడ్లు 94.11 కి.మీ మేర నిర్మించనున్నారు. బాగా దెబ్బతిన్న 12 రోడ్లలో 69.84 కి.మీ మేర మరమ్మతులు చేపట్టగా, 50 రోడ్లకు సంబంధించి 222 కి.మీ మేర తక్షణ మరమ్మతులు, ప్యాచ్ వర్కులు చేపట్టనున్నారు.

ఇంటెన్సివ్ ప్యాచ్ వర్కుల కింద 19 రోడ్లలో 107.79కి.మీ మేర, అంచులు తెగిన రోడ్ల ప్యాచ్ వర్కులు, జంగిల్ క్లియరెన్స్ కింద 33 రోడ్లలో 176.63 కి.మీ మేర రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. వీటితోపాటు హనుమాన్పాలెం వద్ద ఆర్వోబీ నిర్మాణానికి రూ. 28 కోట్లు కేటాయించారు. కొండవీడు ఘాట్ రోడ్డుకు 6.8 కోట్లు కేటాయించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com